## 21వ వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి ఊపుం



**హుజూర్‌నగర్, డైనమిక్ న్యూస్** పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన్నీరు మల్లికార్జునరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఉదయం వార్డు ఇంచార్జి చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు ప్రచారం చేపట్టారు. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. అభ్యర్థి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, అర్హులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సహాయం అందజేసిన గ్రామ సర్పంచ్: మాలోత్ ఆశీషి మనోహర్



**డైనమిక్ న్యూస్ మాసాయిపేట** మాసాయిపేట మండలంలో గల చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం ఎరుకల రవి మరణించడంతో వారి కుటుంబం పెద్దదిక్కు లేకుండా అనాథ అవ్వడం జరిగింది. తమ వంతు సాయంగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అంసి మనోహర్ అవ్వడం జరిగింది. మరియు 5 వ వార్డు సభ్యురాలు చేపూరి శిరీష సాయి 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ చారి, మాజీ ఉప సర్పంచ్ ముదిరాజ్ బాలకృష్ణ , ఎస్ సి సంఘం అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్, పొన్న శ్రీనివాస్ ,అందే లింగం ,ఎరుకల భూషణం, గొల్ల రమేష్ మరియు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాది హంతకులను కఠినంగా శిక్షించాలి



**హుజూర్‌నగర్, డైనమిక్ న్యూస్** రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ హత్యను నిరసిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన చేపట్టారు.స్వప్నపై గతంలో రెండుసార్లు హత్యాయత్నాలు జరిగినా పోలీసులు స్పందించకపోవడం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని వారు ఆరోపించారు. హంతకులతో పాటు విధులలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలు అందజేశారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని మున్సిపాలిటీలన్నింటిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**వామపక్ష అభ్యర్థులకు అభివృద్ధిలో ప్రాధాన్యత**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హుజూర్‌నగర్ 17వ వార్డులో సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థి గుండు తిరుపతమ్మవెంకటేశ్వర్లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తామని, మిత్ర పక్షాలైన వామపక్ష కౌన్సిలర్లకు అభివృద్ధి పథకాలలో తగిన భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 47వ వార్డులో బీజేపీ అభ్యర్థి ధనుంజయ్ గౌడ్ జోరు ప్రచారం



**డైనమిక్ న్యూస్,సూర్యాపేట** సూర్యాపేట పట్టణంలోని 47వ వార్డులో బీజేపీ అభ్యర్థి పోలగాని ధనుంజయ్ గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వ్యాపారులు, ఉద్యోగులకు వివరించారు.గురువారం వార్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్రం నిధులు అందిస్తోందని, తనను గెలిపిస్తే వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో ప్రమాదకర స్థితిలో 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్




**గరిడేపల్లి, డైనమిక్ న్యూస్** గరిడేపల్లి మండల కేంద్రంలోని కల్మలచెరువు రోడ్డు చౌరస్తాలో ఉన్న 11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రక్షణ చర్యలు లేకుండా ప్రమాదకరంగా ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడలిలో భూమికి తక్కువ ఎత్తులో, ఫెన్సింగ్ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో పాదచారులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.స్థానిక లైన్‌మెన్, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, హెచ్చరిక బోర్డులు అమర్చాలని కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గరిడేపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పార్థివ దేహానికి పూలమాలలు వేసిన మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి



**డైనమిక్ న్యూస్, మోతే** మోతే మండలం మోతే గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కా రింగులనారాయణ గౌడ్ అకాల మరణాన్ని చింతిస్తూ వారి పార్థీవదయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. మరియు మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు. కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో వివో ఏ భవనానికి శంకుస్థాపన చేసిన మండల పార్టీ అధ్యక్షుడు



**డైనమిక్ న్యూస్, మోతే** మోతే మండలం గ్రామ రాఘవపురం ఎక్స్ రోడ్ వివో ఏ భవనానికి భవనానికి శంకుస్థాపన చేసి అనంతరం ఐదు లక్షల విలువ గల ఒక కుంట స్థలం భవనాన్ని విరాళంగా ఇచ్చిన గ్రామవాసి బట్టిపెల్లి మల్లయ్య నీ మర్యాదపూర్వకంగా సన్మానించి అభినందనలు తెలిపిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో రాఘవపురం ఎక్స్ రోడ్డు సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. గ్రామ శాఖ అధ్యక్షులు నాగమల్లయ్య గౌడ్. వివో ఏలు గురజాల శ్రీలత. కొమ్ము శ్రీలత. వార్డు సభ్యులు. ముఖ్య నాయకులు కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో క్లీన్ స్వీప్ లక్ష్యంగా కాంగ్రెస్

**15కి 15 గెలుపే నిజమైన విజయం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులకు గాను 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిందేనని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కేవలం మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయడం గెలుపు కాదని, అన్ని వార్డుల్లో విజయం సాధించడమే సంపూర్ణ విజయమని అన్నారు.తానే చేయించిన సర్వేల్లో కాంగ్రెస్‌కే స్పష్టమైన ఆధిక్యం ఉందని తెలిపారు. గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే ఇందుకు కారణమన్నారు. నిధులు మరింత రావాలంటే సంపూర్ణ గెలుపు అవసరమని స్పష్టం చేశారు.విభేదాలు పక్కనపెట్టి కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు, సీపీఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. తిరుమలగిరిలో జరిగిన సమీక్షలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల కమిషన్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు, టాయిలెట్లు, వికలాంగులువృద్ధులకు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం పోలింగ్ స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.

## రాఘవపురం ఎక్స్ రోడ్డు ఉపాధి హామీని తనిఖీ చేసిన ఏపీఓ



**డైనమిక్ న్యూస్ ,మోతే** రాఘవపురం ఎక్స్ రోడ్ ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపీవో నగేష్. ఉపాధి హామీలకు ఉదయం నుండి సాయంత్రం వరకు చేసితే 300 రూపాయలు పడతాయని తెలియజేశారు గడ్డపారలు పారలు తట్టలు తీసుకొని రావాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. పంచాయతీ సెక్రెటరీ సంపత్ కుమార్. మెట్లు కోల కృష్ణ. మండవ శ్రీనివాస్. కారింగుల సరిత.కారింగుల సైదులు. కా రింగుల లింగమూర్తి. కారింగుల జానయ్య. కోల రవీందర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



**డైనమిక్ న్యూస్, మాసాయిపేట** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో రూ.10 లక్షల ప్రత్యేక నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి గ్రామ సర్పంచ్ భవాని సౌందర్యరఘుపతి గురువారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, కుట్టు మిషన్లు, హస్తకళలు, కుటీర పరిశ్రమలపై శిక్షణలు అందిస్తామని తెలిపారు. ఆరు నెలల్లోగా నాణ్యమైన నిర్మాణంతో భవనాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ సంతోష్ రెడ్డి, ఎంపీడీఓ విఘ్నేశ్వర్, ఎంపీవో నరేష్ కుమార్, సీసీ సుల్తాన, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 36వ వార్డులో రాచకొండ దేవికకు భారీ మెజారిటీతో గెలుపు కల్పించాలి

**మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్**



**డైనమిక్ న్యూస్,సూర్యాపేట** సూర్యాపేట పట్టణం 36వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రాచకొండ దేవికను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ పిలుపునిచ్చారు. గోపాలపురంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.రాచకొండ కృష్ణ చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఆయన కుమార్తె రాచకొండ దేవికను కౌన్సిలర్‌గా గెలిపించాలని కోరారు. దేవికకు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 36వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మన్సూర్ బీకి మద్దతు పటేల్ రమేష్ రెడ్డి



**డైనమిక్ న్యూస్, సూర్యాపేట** సూర్యాపేట మున్సిపాలిటీ 36వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ మన్సూర్ బీకి మద్దతుగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మన్సూర్ బీని గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ మేనేజర్ గారికి టీఎస్ జేప క్యాలెండర్ అందజేత టీ స్ జె ఏ




**డైనమిక్ న్యూస్ మాసాయిపేట :** మాసాయిపేట మండల కేంద్రంలో ఉన్న కెనరా బ్యాంక్ మేనేజర్ గారికి టిజేయూ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్యాలెండర్ అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మాసాయిపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులను కూడా కలసి క్యాలెండర్లను అందజేయడం జరిగింది కార్యక్రమంలో టీఎస్ జెఏ మెదక్ ప్రెసిడెంట్ చేపూరి సాయిబాబు మాసాయిపేట్ మండల్ మెదక్ జిల్లా ఇన్చార్జ్ శివ శంకర్ పాల్గొన్నారు

